RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com
తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | మంగళవారం | 20 -02 - 2024
సంపుటి: 1 | సంచిక : 274 | పేజీలు : 4 | వెల : 5/-

## సుక్మాలో తొలిసారి ఎగిరిన జాతీయ జెండా



3లో

# చెయ్యి దాటి..



- కాంగ్రెస్‌ను వీడుతున్న సీనియర్లు
- పార్లమెంట్ ఎన్నికల వేళ షాకులు
- అధిష్టానానికి పరీక్షగా పరిస్థితులు
- అయోమయంలో పార్టీ శ్రేణులు

న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు : లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్‌లు తగులుతున్నాయి. గతంలో సీఎంలుగా, కేంద్ర మంత్రులుగా చేసిన సీనియర్ నేతలు ఒక్కొక్కరిగా ఆ పార్టీకి గుడ్‌బై చెబుతున్నారు. ఇటీవలి కాలంలో మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్‌చవాన్, మాజీ ఎంపీ మిలింద్ దేవ్‌రా వంటి నేతలు కాంగ్రెస్‌ను వీడగా తాజాగా ఆ లిస్టులో మధ్యప్రదేశ్ మాజీ సీఎం కమల్ నాథ్‌తోపాటు పార్టీలో సీనియర్ నేతగా ఉన్న ఎంపీ మనీశ్ తివారీ పేర్లు కూడా రాజకీయ వర్గాల్లో గట్టిగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం పంజాబ్‌లోని ఆనంద్‌పూర్ లోక్‌సభ నియోజకవవర్గ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న తివారీ.. బీజేపీతో టచ్‌లో ఉన్నారని, ఆయన లోక్‌సభ ఎన్నికలకు ముందే కాంగ్రెస్‌ను వీడి బీజేపీ తో చేరనున్నారనే వార్తలు గుప్పుమన్నాయి. మనీశ్ తివారీ బీజేపీ టికెట్‌పై లూథియానా స్థానం నుంచి పోటీచేసేందుకు ఆసక్తి చూపుతున్నారనే ప్రచారం జరుగుతున్నది. బీజేపీలో చేరేందుకు మాజీ సీఎం కమల్‌నాథ్ తన

మిగతా 2వ పేజీలో...

# పొత్తులా! ఎత్తులా..?

- అంతర్మథనంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్
- బీజేపీతో దోస్తీకి ప్రయత్నాలు చేస్తున్నట్లు ప్రచారం
- పొత్తు కుదరకపోతే పరిస్థితులపై కేసీఆర్ తర్జనభర్జన
- పార్లమెంట్ ఎన్నికల వేళ గులాబీల్లో గందరగోళం



హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : రాజకీయాలంటేనే అవసరాలు.. అవసరాల ఆధారంగానే రాజకీయాలు నడుస్తాయి. రాజకీయ పార్టీలు సేవ చేసే మఠాలు కాదు కాబట్టి.. వారి ప్రయోజనాలకు అనుగుణంగానేఅడుగులు వేస్తాయి. ఇందులో ఏ రాజకీయ పార్టీ కూడా సుద్ధ పూస కాదు. అధికారంకోసం పొత్తు పెట్టుకుంటాయి. అదే అధికారం కోసం పొత్తును తెంచుకుంటాయి. విలువలు, వంకాయలు అని వెతకాల్సిన పని లేదు.. అయితే ఇప్పుడు తెలంగాణ రాజ కీయాల్లో ఒక ఆసక్తికరమైన రాజకీయ పొత్తు చర్చల్లో ఉంది. అది ముడిపడుతుందా? విడిపోతుందా? అనేది పక్కన పెడితే ప్రస్తుతానికైతే ఆసక్తికరమైనచర్చకు దారితీస్తోంది. త్వరలో

మిగతా 2వ పేజీలో...



## కాంగ్రెస్‌లోకి ఈటెల

3లో



## ఎమ్మెల్యే అడ్లూరికి గాయాలు

3లో





## జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8,437 కోట్లు

4లో



## పాలమూరులో నువ్వా.. నేనా ?

3లో



# ఐదేళ్లు కనీస మద్దతు ధర

- పలు పంటల కొనుగోళ్లకు హామీ
- ఎలాంటి పరిమితి ఉండదన్న కేంద్రం
- ఇందుకు ఒక పోర్టల్ ఏర్పాటుకు కృషి
- వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్ వెల్లడి
- ఢిల్లీ శివారులో రైతుల ఆందోళన ఫలితం

న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు : తమ డిమాండ్ల సాధనకు ఢిల్లీ శివారులో రైతులు చేపట్టిన ఆందోళనలు సత్ఫలితాలనిస్తున్నాయి. రైతులు డిమాండ్లలో ఒకటైన కనీస మద్దతు ధరకు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రతిపాదన చేసింది. ఐదేళ్లపాటు పలు రకాల పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని కేంద్రం హామీ ఇచ్చింది. ఈ మేరకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్

మిగతా 2వ పేజీలో...

# బీజేపీ భారథం

- తెలంగాణలో ప్రచారానికి సిద్ధం
- రథయాత్రతో ప్రజల్లోకి వెళ్లే ప్లాన్
- ఐదు క్లస్టర్‌గా నియోజకవర్గాలు విభజన
- నేటి నుంచి కదలనున్న ప్రచార రథాలు



హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : తెలంగాణలో పదికి పైగా పార్లమెంట్ సీట్లలో గెలుపే లక్ష్యంగా.. బీజేపీ సమరశంఖం పూరిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా రథయాత్రలకు సిద్ధమైంది. రాష్ట్రాన్ని ఐదు క్లస్టర్లుగా విభజించారు. అవే కొమురం భీం, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, కాకతీయ భద్రకాళీ, కృష్ణమ్మ క్లస్టర్స్. ఈ ఐదు క్లస్టర్లలో ఒకేసారి యాత్రలు చేపడుతోంది. రేపటి నుంచి ప్రారంభమయ్యే ఈ యాత్రలకు పలువురు జాతీయ నేతలను తీసుకుస్తోంది రాష్ట్ర బీజేపీ. ఈ మేరకు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూ జలు చేశారు తెలంగాణ బీజేపీ నేతలు. ఆ తర్వాత.. విజయ సంకల్ప యాత్ర ప్రచార రథాలకు పూజలు చేసి ప్రారంభించారు కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి.. బీజేపీ ఎమ్మెల్యేలు, ముఖ్యనేతలంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యాత్రలు ఉంటాయని చెప్పారు కిషన్ రెడ్డి. హైదరాబాద్ సీటు సహా 17 స్థానాల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులంతా యాత్రల్లో పాల్గొంటారని కిషన్ రెడ్డి తెలిపారు.

### ఎంపీ సీట్లపై కన్ను

కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడంపై కన్నేసిన బీజేపీ.. దేశవ్యాప్తంగా ఎంపీసీట్లు గెలవడమే లక్ష్యంగా అడుగులు వేస్తోంది. పైగా ఎన్డీఏ 400 సీట్లు గెలుచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈక్రమంలో ఎట్టిపరిస్థితుల్లోనూ తెలంగాణలో పది ఎంపీ సీట్లు గెలుచుకోవాలని బీజేపీ కేంద్ర

మిగతా 3వ పేజీలో...

# రేషన్‌కార్డు టెన్షన్!

- కొత్త వాటి కోసం పదేళ్లుగా ఎదురుచూపులు
- పట్టించుకోని గత ప్రభుత్వం..
- ఊసెత్తని కొత్త సర్కారు
- పథకాలన్నీ కార్డుకే లింకు
- 20లక్షల మంది దరఖాస్తు
- సామాన్య ప్రజల్లో జంకు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : 'తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కొత్త రేషన్‌కార్డులు ఇవ్వలేదు. తాము అధికారంలోకి రాగానే రేషన్ కార్డులు జారీచేస్తాం' ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటలు ఇవీ. అధికారంలోకి వచ్చి 70 రోజులు గడిచినా.. ప్రభుత్వం మాత్రం రేషన్ కార్డుల జారీపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. రోజుకో అప్‌డేట్ వినిపిస్తున్నా.. అన్ని పథకాలకు అవసరమయ్యే రేషన్ కార్డుల జారీపై ప్రభుత్వం మాత్రం అధికారిక ప్రకటన జారీ చేయడం లేదు. దీంతో ఇప్పటికే అభయహస్తం దరఖాస్తు చేసుకున్నవారు ఆందోళన చెందుతున్నారు. కొత్త రేషన్ కార్డులు ఎప్పటి నుంచివస్తాయి.. ఎలా అప్లై చేసుకోవాలి అనే అంశంపై చాలా మందిలో గందరగోళం నెలకొంది. అయితే ప్రభుత్వం నుంచి మాత్రం కనీసం దరఖాస్తుల స్వీకరణ ప్రకటనకూడా రావడం లేదు. ఎమ్మెల్యేలు అదిగో.. ఇదిగో అని ప్రకటిస్తున్నారు. కానీ, అధికారిక ఉత్తర్వులు మాత్రం రావడం లేదు. కనీసం దరఖాస్తులు అయినా స్వీకరించాలని అర్హులు కోరుతున్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ ప్రస్తుతం సుదీర్ఘ ప్రక్రియ. దరఖాస్తులు స్వీకరించడం ఒక ఎత్తు అయితే.. అర్హులను ఎంపిక చేయడం కత్తిమీద సామే. నిబంధనల రూపకల్పన, అర్హుల గుర్తింపు, పైరవీలు, ఇంటింటి సర్వే.. అనర్హులతొలగింపు వంటి అంశాలు చాలా కీలకం. ప్రస్తుతం రాష్ట్రంలో 90.14 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయి. ప్రభుత్వం కొత్తగా జారీ చేస్తే భారీగాదరఖాస్తులు వచ్చే అవకాశం ఉంది. వాటి స్క్రుటినీ కష్టతరంగా మారనుంది. ఇదిలాఉంటే ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలకు





రేషన్ కార్డుతప్పనిసరి చేసింది. ప్రస్తుతం 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సబ్సిడీ గ్యాస్‌తోపాటు, ఆరోగ్యశ్రీ, యువతులకు స్కూటీలు, ఇందిరమ్మ ఇళ్లకు రేషన్‌కార్డు తప్పనిసరి చేసింది. ఇటీవల అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ సమయంలోనూ రేషన్‌కార్డు జిరాక్స్

మిగతా 3వ పేజీలో...

# సోనియా, ఖర్గేలకు ఎమ్మెల్సీ కవిత లేఖ

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. తెలంగాణలో ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షు





రాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత లేఖలు రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో

మిగతా 3వ పేజీలో...

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో యాచారం సిఐకి సన్మానం



**యాచారం - ప్రభాత సూర్యుడు :** యాచారం నూతన సిఐ శంకర్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు. ఈ కార్యక్రమంలో మొండిగౌరెలి మాజీ సర్పంచ్ బండిమీద కృష్ణ మాదిగ ,బోడ కృష్ణ , జోగు కృష్ణ , విహెచ్పిఎస్ కాళ్ల జంగయ్య, చింతుల సాయిలు, జోగు అంజయ్య, కంబాలపల్లి సాయిలు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్, మహమ్మద్ సలీం తదితరులు పాల్గొన్నారు.



# యువతలో ఐక్యమత్యానికి క్రీడలు దోహదం

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి
- సామాజిక కార్యక్రమాలలో యువత భాగస్వామ్యం కావాలి
- ఆరుట్లలో వేణుగోపాల స్వామి జాతర సందర్భంగా క్రికెట్ పోటీలు

**మంచాల - ప్రభాత సూర్యుడు :** సామాజిక కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం అవ్వాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆరుట్ల గ్రామంలో జరిగే శ్రీ వేణుగోపాల స్వామి జాతర సందర్భం గా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యం లో నిర్వహించే క్రికెట్ పోటీల కరపత్రాన్ని యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దాసరమోని అశోక్ ఆధ్వర్యంలో సోమ వారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా కొంగర విష్ణువర్ధన్ రెడ్డి మాట్లా డుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే క్రికెట్ పోటీల్లో గ్రామంలోని క్రీడాకారులు ప్రతి ఒక్కరు పాల్గొనాలని క్రీడల వల్ల యువత లో సేవాభావం సోదరభావం ఐక్యమత్యం ఏర్పడుతాయని అన్నారు. క్రీడలు మానసిక శారీరక ఉ ల్లాసాన్ని ఉత్సాహాన్ని అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరుట్ల ఎంపీటీసీ కావలి శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు రావుల భాషా, దాసరామోని రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మా-సయ్య గౌడ్ ,సాతిరి ఎల్లేష్, మార సురేష్ ,డాక్టర్ దశరథ ,మాధగోని జంగయ్య,ఎన్నిద్దుల సురేష్ ,మాణిపాటి వెంకటేష్ ,చంద్రకాంత్ నాయక్ ,బుట్టి కృష్ణ ,ఆమంచ కృష్ణ ,రావుల యాదయ్య, చెనమోని శంకర్ ,మంకు ప్రవీణ్, రావుల రాఘవ ,వేదిరే సికిందర్ రెడ్డి, రావుల నాగరాజు, ధన్నే మహేష్, పంబాల శివ ,జిలమోని శ్రీను, కిషోర్, రాయుడు ,చీమర్ల గణేష్, పంభాల శ్రవణ్ ,ఇంద్రోజు సాయి ,వికాస్ చారి ,లింగస్వామి ,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కమ్యూనిటీ పారామెడిక్ వైద్యుల ఐక్యవేదిక మీటింగ్



## రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఉక్కుల అశోక్

**ఇబ్రహీం పట్నం - ప్రభాతసూర్యుడు :** ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని భారత్ ఫంక్షన్ హాల్ లో సోమవారం జరిగిన తెలంగాణ కమ్యూనిటీ పారా మెడిక్ వైద్యుల ఐక్యవేదిక కమిటీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం నియో జకవర్గంలోని ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యుల సమావేశాన్ని రాష్ట్ర అధ్య క్షుడు డాక్టర్ ఉక్కుల అశోక్ ఆధ్వ ర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా అశోక్ ఉక్కుల మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని, జిల్లాలలో ఆర్ఎంపి , పి.ఎం.పి డాక్టర్లపై జరు గుతున్న దాడులపై వారికి రక్షణ కల్పించే విధంగా ఆర్ఎంపి వ్యవస్థను కాపాడుకుందామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి డా. పీటర్, మం చాల మండల అధ్యక్షుడు డా. ఎండి జాంగిర్, యాచారం మండల అధ్య క్షుడు డా. మంద మహేందర్, ప్రధా న కార్యదర్శి డా. సామ నిరంజన్, తురకయంజాల్ అధ్యక్షుడు డా.సి. రామకృష్ణ,డా. డా. మోహన్ చారి, ఇబ్రహీంపట్నం మండల ఉపాధ్య క్షులు డా. ఖాజా ఖాన్, డా. యూని స్, హయత్ నగర్ మండల్ అధ్య క్షులు డా. విప్ప, వెంకటేశ్వర్లు, డా. శంకర్, డా. నరసింహ గౌడ్, డా. హిరాలాల్, డా. లక్ష్మణ్ పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి...

## రేవంత్ కు డీఎస్సీ అభ్యర్థుల వినతి



**హైదారాబాద్ - ప్రభాతసూర్యుడు :** 2008లో నాటి రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6వ తేదీన 35 వేల పోస్టులతో మెగా డీఎస్సీని ప్రకటించింది. ఎస్జీటీ పోస్టులను కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేస్తామని, బీఈడీ, డీఈడీ అభ్యర్థులు అర్హులని చెప్పింది. సుమారు 50 రోజుల తర్వాత ఎస్జీటీ పోస్టుల్లో 30 శాతం డీఈడీ అభ్యర్థులకు కేటాయిస్తూ 2009 జనవరి 29వ తేదీన జీవో నంబర్ 28ను తీసుకొచ్చింది. బీఈడీ అభ్యర్థులు కోర్టుకు వెళ్లగా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ప్రభుత్వం నియమించిన కేబినెట్ సబ్ కమిటీ కూడా కామన్ మెరిట్ ప్రకారం భర్తీ చేయాలని సూచించింది. దీంతో నోటిఫికేషన్ ప్రకారమే ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వం 2010 జూన్ 21న.. జీవో 27ను విడుదల చేసింది. దీని ప్రకారం అధికారులు నియామక కౌన్సిలింగ్ ప్రక్రియను ప్రారంభించారు.జిల్లాల వారీగా కామన్ మెరిట్ ప్రకారం ఎంపికైన అభ్యర్థుల జాబితాను అధికారులు ప్రకటించారు. 2009 జూన్ 27వ తేదీన కౌన్సిలింగ్ ప్రక్రియ కూడా మొదలైంది. డీఈడీ అభ్యర్థులు పరిపాలన ట్రిబ్యునల్‌ను ఆశ్రయించగా.. జూన్ 28న కౌన్సిలింగ్‌పై స్టే విధించింది. జీవో 28 ప్రకారం 30 శాతం కోటా కల్పిస్తూ కౌన్సిలింగ్ నిర్వహించాలని ట్రిబ్యునల్ ఆదేశించింది. దీంతో అధికారులు కౌన్సిలింగ్ నిలిపివేశా-రు. ఆ తర్వాత 30 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కొత్త మెరిట్ లిస్టు విడుదల చేసి 2010లో ఉద్యోగాలు ఇచ్చారు. దీంతో మంచి మార్కులు సాధించినా ఉద్యోగం రాక ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 3500 మంది బీఈడీ అభ్యర్థుల కలలు కుప్పకూలిపో యాయి. ఇందులో తెలంగాణ అభ్యర్థులు 1200 మంది వరకు ఉన్నారు. అప్పటి నుంచి వారు తమకు న్యాయం చేయాలని ప్రభుత్వం చుట్టూ.. కోర్టుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధర్నాలు, రాస్తా రోకోలు, నిరాహార దీక్షలు.. ఇలా అన్ని ప్రయ త్నాలు చేశారు. 2013 జూలై 15న సుప్రీంకోర్టు బీఈడీ అభ్య ర్థులకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఉద్యోగాలు ఇచ్చే అం శాన్ని పరిశీలించాలని సూచించింది. అయినా నాటి ప్రభుత్వం పట్టించుకోలేదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే న్యాయం చేసా-మని చెప్పి ఇందిరా పార్కులో హామీ ఇచ్చిన టీఆర్ఎస్.. అధికారంలోకి వచ్చాక మాట మార్చింది2016 జనవరి 3వ తేదీన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయంగా బీఈడీ అభ్యర్థుల ప్రతినిధులను సచివాలయానికి పిలిపించుకున్నారు. వారికి జరిగిన అన్యాయాన్ని వారం రోజుల్లోగా సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. పని పూర్తయ్యే వరకు ఇక్కడే ఉ ండాలంటూ మంజీరా గెస్ట్ హౌస్‌లో సదుపాయం కల్పించాలని చెప్పారు. ప్రతినిధుల బృందం దాదాపు వారం రోజుల పాటు మంజీరా గెస్ట్ హౌస్‌లో ఉండి ఎదురు చూశారు. కానీ హామీ అమలు చేయలేదు. ఆ తర్వాత వరంగల్‌లో నిర్వహించిన బహిరంగ సభలో కూడా నష్టపోయిన బీఈడీ అభ్యర్థులకు ఉ ద్యోగాలు ఇస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. 2017 ఫిబ్రవరి 8వ తేదీన రాష్ట్ర హైకోర్టులో జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని బెంచ్, 27 సెప్టెంబర్ 2022న హైకోర్టు ధర్మాసనం బీఈడీ అభ్యర్థులకు అనుకూలంగా తీర్పునిచ్చాయి. పిటిషనర్లకు ఉద్యోగాలు ఇవ్వాలని ఆదేశించింది. అయినా కేసీఆర్ ప్రభుత్వం పట్టించుకోలేదు. తాజాగా ఈనెల 8వ తేదీన రాష్ట్ర హైకోర్టు డీఎస్సీ 2008 బాధితుల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని గురువారం తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ప్రస్తుతం ఖాళీల్లో వారిని భర్తీ చేయండి లేదా.. నష్టపోయిన బీఎడ్ అభ్యర్థులకు ఏపీలో మాదిరిగా కనీసం కాంట్రాక్ట్ పద్దతిలో అయినా ఉద్యోగాలు ఇవ్వండని ఆదేశించింది. ఏపీలో దాదాపు రెండున్నర సంవత్సరాల కింద డీఎస్సీ 2008 బాధితులకు కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు ఇచ్చారు. తాజా తీర్పు ప్రకారం మరో 50 మందికి పోస్టింగ్స్ ఇచ్చారు. దాదాపు 15 సంవత్సరాలుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నామని.. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వమైనా తమకు న్యాయం చేయాలని అభ్యర్థులు కోరుతున్నారు.

# పొత్తులా! ఎత్తులా..?

మొదటిపేజీ తరువాయి..

జరిగే పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్రసమితి, భారతీయ జనతా పార్టీ కలిసి పోటీ చేస్తాయా? రెండు పార్టీల ఉమ్మడిశ-త్రువు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే కలయిక తప్పదా? రాజకీయంగావైరుధ్యాలు ఉన్నప్పటికీ..ఈ ఎన్నికల్లో వాటిని పక్కన పెట్టాలనేనిర్ణయానికి వచ్చారా? అంటే దీనికి అవును అనే సమాధానాలు ఢిల్లీ వర్గాలనుంచి వస్తున్నాయి. ఈ పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి, భారతీయజనతా పార్టీ కలిసి పోతాయని రెండు రోజులుగా విస్తృతంగా ప్రచారంజరుగుతోంది. అయితే ఈ ప్రచారంపై అటు కారు, ఇటు కమలం పార్టీ నాయకులుస్పందించలేదు. కానీ బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బరస్ట్అయ్యారు. " భారత రాష్ట్ర సమితితో మెడకాయ మీద తలకాయ ఉన్న వాడెవడైనా పొత్తుపెట్టుకోడు" అని కీలక వ్యాఖ్యలు చేశారు. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు కిషన్రెడ్డి పై ఉన్న అసంతృప్తి వల్లే అని ప్రచారం కూడా జరిగింది. మరోవైపు భారతరాష్ట్ర సమితిని ఎట్టి పరిస్థితుల్లో ఎన్డీఏలో తెచ్చుకోబోమని స్వయంగాప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారని బండి సంజయ్ అంటున్నారు. అయితే బండిసంజయ్ మాటలు విన్న చాలా మంది తేలిగ్గా తీసుకుంటున్నారు. ఎందుకంటరాజకీయాలలో ఎప్పటి మాటలు అప్పుడే ఉంటాయి. బండి సంజయ్ భారత రాష్ట్ర సమితితో గురించి మాట్లాడినప్పుడు మాజీ మంత్రి మల్లారెడ్డి మరోరకంగావ్యాఖ్యానించారు. బండి సంజయ్ వల్ల అయ్యేది, పోయేది ఏదీ లేదన్నారు.ఎటువంటి పొత్తులు లేకపోయినా మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం నుంచి తనకుమారుడు పోటీ చేస్తాడని మల్లారెడ్డి ప్రకటించారు.అంటే మల్లారెడ్డిబిజెపితో పొత్తును ఏమాత్రం ఖండించలేదు. పైగా పై స్థాయిలో చర్చలుజరుగుతున్నాయి అనే సంకేతాలు ఇచ్చారు. భారత రాష్ట్ర సమితి అధిష్టానం నుంచిఎటువంటి సంకేతం లేకుండా మల్లారెడ్డి అలాంటి మాటలు మాట్లాడారను కోవడానికిలేదు. మరోవైపు బిజెపితో పొత్తు పెట్టుకుంటే ఎలా ఉంటుంది అనే విషయాన్నిభారత రాష్ట్ర సమితి నాయకులను కేసీఆర్ అడిగి తెలుసుకున్నట్టు ప్రచారంజరుగుతోంది. మరో వైపు ఢిల్లీ స్థాయిలో పొత్తులకు సంబంధించి చర్చలునడుస-





్తున్నట్టు సమాచారం. ప్రస్తుత సర్వే నివేదికల ఆధారంగా ఈసారి జరిగేపార్లమెంట్ ఎన్నికల్లోనూ బిజెపి అధికారంలోకి వస్తుందని సంకేతాలువినిపిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఇవే చివరి ఎన్నికలుకావడంతో ఉన్న 400కు మించి పార్లమెంటు స్థానాలు గెలుచుకోవాలని ఆయనభావిస్తున్నారు. ఇందిరా గాంధీ హయాంలో తప్ప ఇంతవరకు మనదేశంలో ఏ రాజకీయపార్టీకి ఆ స్థాయిలో పార్లమెంటు స్థానాలు రాలేదు. ఈ ఘనతపై దృష్టిసారించిన నరేంద్ర మోడీ కాంగ్రెస్ మినహా దేశంలోని అన్ని ప్రతిపక్షపార్టీలను ఎన్డీఏలో చేర్చుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ఇలాంటి వ్యాఖ్యలను చేశారు. అరవైపు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పరిస్థితి బాగోలేదు. పార్లమెంట్ ఎన్నికలకుముందు కీలక నాయకులు మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కొన్నికొన్ని పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా ముందుకురావడం లేదు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీని నిలువరించాలంటే బిజెపిసపోర్ట్ తీసుకోవాలని కేసిఆర్ భావిస్తున్నట్టు సమాచారం. ఇండియా కూటమి కూడాఅంత బలంగా లేనందున బిజెపితో పొత్తు పెట్టుకోవడం తప్ప వేరే మార్గం లేదనికేసీఆర్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ పొత్తుకు సంబంధించి ఢిల్లీస్థాయిలో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో.. కారు, కమలం మధ్య ముడిపడేందుకే ఏక్కువ అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా వాటినేనిజం చేస్తున్నాయి.

# చెయ్యి దాటి..

మొదటిపేజీ తరువాయి..

కుమారుడు, ఎంపీ నకుల్ నాథ్‌తో కలిసి ఢిల్లీ చేరుకొన్నారని ఓవైపు ప్రచారం జరుగుతుండగా.. ఇందుకు బలం చేకూర్చేలా కీలక పరిణామం చోటుచేసుకొన్నది. కమల్‌నాథ్‌కు విధేయులుగా భావించే మధ్యప్రదేశ్‌కు చెందిన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆదివారం ఢిల్లీ చేరుకొన్నారు. చింధ్వారా రీజియన్‌కు చెందిన వీరంతా కమల్‌నాథ్‌తో కలిసి కమలం పార్టీ తీర్థం పుచ్చుకోనున్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఈ క్యాంపులో మాజీ మంత్రి లఖన్ గంగోరియా కూడా ఉ న్నట్టు తెలుస్తున్నది. వీరంతా కాంగ్రెస్ అగ్రనేతల ఫోన్లకు స్పందించడం లేదని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. మధ్యప్రదేశ్‌లో 20 మందికి పైగా పార్టీ ఎమ్మెల్యేలను తమ వెంట తీసుకెళ్లేందుకు కమల్‌నాథ్ వర్గం ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

## కాంగ్రెస్ నుంచి బయటకు సీనియర్లు

కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నేతలు వరుసకట్టి బయటకు వెళ్తున్నారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చవాన్‌తో సహా గత పదేండ్లలో ఏకంగా తొమ్మిది మంది మాజీ ముఖ్యమంత్రులు హస్తానికి రాంరాం చెప్పారు. ఈ జాబితాలో అమరిందర్



సింగ్(పంజాబ్), గులాం నబీ ఆజాద్(జమ్ముకశ్మీర్), విజయ్ బహుగుణ(ఉత్తరాఖండ్), అజిత్ జోగి(చత్తీస్‌గఢ్), ఎస్‌ఎం కృష్ణ(కర్ణాటక), నారాయణ్ రాణే(మహారాష్ట్ర), గిరిధర్ గమాంగ్(ఒడిశా) ఉన్నారు.అశోక్ చవాన్ గత వారం కాంగ్రెస్‌ను వీడగా.. గత నెల జనవరిలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌కు సన్నిహితుడు, మాజీ ఎంపీ మిలింద్ దేవ్‌రా కూడా బయటకు వెళ్లిపోయారు. పార్టీ నాయకత్వం నుంచి గాంధీ కుటుంబం తప్పుకొని, ఇతర నేతలకు అవకాశం ఇవ్వాలని 2022లో డిమాండ్ చేసిన సీనియర్ నేత, మాజీ కేంద్ర మంత్రి కపిల్ సిబల్.. తర్వాత రెండు నెలలకే కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారు. ఇంకా ఆ పార్టీని వీడిన వారిలో పంజాబ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు సునీల్ జక్కర్, జ్యోతిరాదిత్య సింధియా, సుస్మితా దేవ్, ఆర్పీఎన్ సింగ్, అశ్విని కుమార్, హార్దిక్ పటేల్ వంటి నేతలు ఉన్నారు.

# ఐదేళ్లు కనీస మద్దతు ధర

మొదటిపేజీ తరువాయి..

వెల్లడించారు. ఢిల్లీ చలో పేరిట ఆందోళన చేపట్టిన రైతులతో కేంద్రం జరిపిన నాలుగో విడత చర్చలు ముగిశాయి. ఆదివారం రాత్రి రైతు నేతలతో కేంద్రం తరఫున వ్యవసా-యశాఖ మంత్రి అర్జున్ ముండా, వాణిజ్య మంత్రి పీయూష్ గోయెల్, హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ చర్చలు జరిపారు. రైతులు, కేంద్రం మధ్య జరిగిన ఈ చర్చల్లో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా పాల్గొన్నారు. ఆదివారం రాత్రి 8.15 గంటలకు ప్రారంభమైన ఈ చర్చలు సోమవారం తెల్లవారుజామున ఒంటి గంటకు వరకు ుగిశాయి.సమావేశం అనంతరం పీయూష్ గోయెల్ మాట్లాడుతూ.. "రైతులతో ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఐదేళ్లపాటు పప్పు ధాన్యాలు, మొక్కజొన్న, పత్తి పంటలను ప్రభుత్వ ఏజేన్సీలు కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తాయని మా బృందం ప్రకటించింది. మినుములు, మైసూర్ పప్పు, కందులు, మొక్కజొన్న పండించే రైతులతో ఎన్‌సీపీఎఫ్, ఎన్ఏఎఫ్ఈడీ వంటి సహకార సంఘాలు ఒప్పందం కుదుర్చుకుంటాయి. కొనుగోళ్లపై ఎలాంటి పరిమితి ఉండదు. దీని కోసం ఒక పోర్టల్ కూడా అభివృద్ధి చేస్తాం. దీంతో పంజాబ్‌లో వ్యవసాయానికి రక్షణ లభిస్తుంది. భూగర్భ జలమట్టాలు మెరుగవుతాయి. సాగు భూములు సిస్సారంగా మారకుండా ఉంటాయి." అని తెలిపారు. ఇక ప్రభుత్వ ప్రాతిపాతనపై నిపుణుల అభిప్రాయం తీసుకున్న తర్వాత తమ భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పంధేర్ తెలిపారు.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com



# ఎమ్మెల్యే అడ్లూరికి గాయాలు

**ధర్మపురి - ప్రభాతసూర్యుడు :** జగిత్యాల జిల్లా ధర్మపురి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి బోల్తాపడింది... సోమవారం తెల్లవారు జామున జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో అడ్లూరిలక్ష్మణ్ కుమార్ తో పాటు పలువురికి స్వల్ప గాయాలయ్యాయి... జగిత్యాల జిల్లాధర్మపురి నియోజకవర్గ కేంద్రానికి వెల్తుండగా ఎండపల్లి మండలం అంబారిపేటవద్ద విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రయాణిస్తున్న కారు బోల్తాపడింది...ఎదురుగా వస్తున్న లారీని తప్పించే ప్రయత్నంలో వాహనం అదుపు తప్పినట్టుగాతెలుస్తోంది... సోమవారం తెల్లవారు జామున 3.15 నిమిషాల ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తలకు దెబ్బ తగిలింది. ఈ ప్రమాదంలోమరికొంత మందికి స్వల్ప గాయాలైనట్టు సమాచారం...అయితే లక్ష్మణ్ కుమార్ ను హుటాహుటిన కరీంనగర్ లోని అపోలో రీచ్ ఆసుపత్రికి తరలించి చికిత్సఅందిస్తున్నారు. ప్రాథమికంగా అందిన సమాచారాన్ని బట్టి లక్ష్మణ్ కుమార్కు అన్ని రకాల పరీక్షలు నిర్వహించినట్టుగా సమాచారం...ఆయన ఆరోగ్యం బాగానేఉందని వైద్యులు తెలిపినట్టుగా సమాచారం... వెల్గటూర్ ఎస్సైతో పాటు పలవురుఅధికారులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అపోలో ఆసుపత్రి వద్దకుచేరుకున్నారు.

# మూసీ అభివృద్ధిపై సీఎం రేవంత్ సమీక్ష

**హైదరాబాద్ -ప్రభాతసూర్యుడు :** మూసీ నదీ పరివాహక అభివృద్ధిపై నానక్ రామ్ గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. మూసీ రివర్ బౌండరీస్ లొకేషన్ స్కెచ్ తో పాటు పలు వివరాలను సీఎం కు అధికారులు వివరించారు. మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని ఆదేశం ఇచ్చారు. ఇందుకు ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు సూచిం చారు. నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలన్నారు.



# పాలమూరులో నువ్వా.. నేనా ?

**మహబూబ్ నగర్, ప్రభాతసూర్యుడు :** అసలే కాంగ్రెస్ పార్టీ తరపున పీసీసీ ఛీఫ్, సీఎం రేవంత్ రెడ్డి ఇంఛార్జ్గా ఉన్న నియోజకవర్గం అది. గులాబీ పార్టీ ఆ పార్లమెంట్ సెగ్మెంట్లో ఒక్కఎమ్మెల్యే సీటు గెలవలేదు. సిట్టింగ్ అభ్యర్థి బలహీనంగా కనిపించడంతో గట్టిఅభ్యర్థినే నిలబెట్టాలనే సంకల్పంతో ఉంది అధిష్టానం. ఎంత మందిని సంప్రదించినా అందరూ పక్కకు తప్పుకుంటున్నారు. చివరికి ఆ నేత మెడకే పార్లమెంట్ అభ్యర్థిగా దండేయనున్నట్లు చర్చలు నడుస్తున్నాయి. పాలమూరుపాలిటిక్స్ రసవత్తరంగా సాగుతున్నాయి. ఓ పక్క కాంగ్రెస్, బీజేపీలో నేనంటే నేను అంటూ ఎంపీ టికెట్ కోసం నేతలు క్యూ కడుతుంటే.. నిన్నటి వరకురాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్లో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి భయానికి ఎంపీ ఎన్నికల్లోపోటీకి నేతలేవరూ ముందుకు రావడం లేదు. అసెంబ్లీ ఎన్నికల ఓటమి నేపథ్యంలోపార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలనే బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం సవాల్గా తీసుకుంది. అందులో భాగంగా ఎంపీ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులతో బరిలో దిగాలని భావిస్తోంది. ముఖ్యంగా మహబూబ్నగర్ ఎంపీ స్థానాన్ని కాంగ్రెస్,బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో వారికి ధీటుగా అభ్యర్థినిదింపాలనుకుంటున్నారు. సిట్టింగ్ను కాదనీ బలమైన నేతనే పోటీ చేయించాలనిగులాబీ అధిష్టానం చూస్తోంది. ఇప్పటికే అభ్యర్థి కోసం విరివిగా సంప్రదింపులు సైతం జరిపిందట. అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్పఓట్ల తేడాతో ఓడినదేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వేంకటేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రిలక్ష్మారెడ్డి, నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి,నారాయణపేట మాజీ ఎమ్మెల్యేలు రాజేందర్ రెడ్డిలలో చర్చలు




జరిపినట్లుతెలిసింది. వీరందరూ పోటీకి దూరంగా ఉంటామనే ఆలోచననే అధిష్టానానికి వినిపించారట. అయితే పార్లమెంట్ సెగ్మెంట్ నుంచి పోటీచేసి గెలవడం అంతసులవైన పని కాదని గులాబీ నేతలు ఆలోచనల్లో పడ్డారట. కాంగ్రెస్ నుంచి సీఎంరేవంత్ రెడ్డి ఇంఛార్జ్గా ఉండడంతో పాటు ఆయన అసెంబ్లీ నియోజకవర్గం కొడంగల్ సైతం ఈ పార్లమెంట్ పరిధిలోని ఉంది. దీంతో పాటుగా బీజేపీ నుంచిడీకే అరుణ, జితేందర్ రెడ్డి వంటి ముఖ్య నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అయితే ఈ రెండు పార్టీలకు ఉన్న పాజిటివ్ టాక్ గులాబీ పార్టీకి లేదనే నేతలుభావిస్తున్నారట. అందులోనూ బరిలో ఉంటే ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఓడినమాజీ ఎమ్మెల్యేలు ఎంతో కృషి చేయాల్సి ఉంటుంది. ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యమయ్యే వ్యవహారం కాదని అనుచరుల వద్ద ప్రస్తావిస్తున్నారట. అయితేపలు దఫాలుగా, పలువురు అధిష్టానం నేతలు తాజా మాజీ ఎమ్మెల్యేలతో మాట్లాడినఎలాంటి ప్రయోజనం లేదని తెలిసింది. దీంతో మొదట అధిష్టానం భావించినట్లుగాదేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర రెడ్డినే ఎలాగైనా ఒప్పించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు సమాచారం. స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి, సానుభూతి, జిల్లాలో అందరి నేతలను సమన్వయం చేసుకునే స్వభావం ఉండడంతో ఆయన వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. ఆల బరిలో ఉంటే పార్లమెంట్ నియోజకవర్గంలోఓడిన మాజీ ఎమ్మెల్యేలు సైతం పార్టీకోసం ఎలాంటి భేషజాలు లేకుండా పనిచేసేఅవకాశం ఉంటుందని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. ఇంత డిస్కషన్ జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల బరికి దూరం గా ఉండాలని ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రధాన అనుచరులు సూచిస్తున్నారట. అధిష్టానం బుజ్జగింపులకు ఆలతలగ్గొతారా.. అనుచరుల సూచనకే ఆమోదం వేస్తారా అన్నది ఆసక్తిగా మారింది.



# సుక్మాలో తొలిసారి ఎగిరిన జాతీయ జెండా

**సుక్మా(ఛత్తీస్గఢ్) - ప్రభాతసూర్యుడు :** దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికీ మావోయిస్టులు చెరలో ఉన్నాయి. అలాంటి ఓ ప్రాంతంలో స్వాతంత్ర్యం సిద్ధించాక తొలిసారి జాతీయ జెండా ఎగురవేయడంతో స్థానికులు సంబరాలు జరుపుకున్నారు. ఛత్తీస్గఢ్లోని సుక్మాలోని పువర్తి గ్రామంలో ఒకప్పుడు ప్రభుత్వానికి సమాంతరంగా మావోయిస్టులు ప్రభుత్వాన్ని నడిపారు. అక్కడ మావోయిస్టుల ప్రాబల్యాన్ని తగ్గించడానికి భద్రతా బలగాలు పోలీసు శిబిరాన్ని ఏర్పాటు చేశాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలకు వ్యతిరేకంగా.. మావోయిస్టులు దాడులకు ప్లాన్ చేశారు. అయితే భద్రతా దళాల తనిఖీలో మావోయిస్టులు పట్టుబడ్డారు. వారిని అదుపులోకి తీసుకున్న తరువాత పోలీసులు.. గ్రామంలో జెండా ఎగరవేయడానికి ఏర్పాటు చేశారు. అలా.. సోమవారం జాతీయ జెండా ఎగురవేసి అక్కడి ప్రజలకు స్వేచ్ఛా వాయువు అందించారు. మావోయిస్టులు కూరగాయలు పండించే భూమిని కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

# స్కాన్ ఎనర్జీ పరిశ్రమలో భారీ పేలుడు

## ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు

**రంగారెడ్డి - ప్రభాతసూర్యుడు :** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల కేంద్రంలోని స్కాన్ ఏనర్జీ ప్రైవేటు పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది పనిలో నిమగ్నమైన కార్మికులపై వేడి ద్రవం పడినట్లు తెలుస్తోంది తీవ్రంగా గాయపడిన కార్మికులను చికిత్స నిమిత్తం షాద్ నగర్ కు తరలించినట్లు తెలుస్తుంది ఈ పేలుడుతో పరిశ్రమ మొత్తం దట్టమైన పొగ అలుముకోవడంతో కార్మికులు బయటికి పరుగులు తీశారు.

# 24న షర్మిల కుమారుడి రిసెప్షన్



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** ఈనెల 24న హైజదరాబాద్ లోని శంషాబాద్ లో వివాహ రిసెప్షన్ కు షర్మిల ఏర్పాట్లు చేశారు. రాజకీయ, సినీ ప్రముఖులందరికీ ఆహ్వానాలు అందాయి. తెలుగుదేశం అధినేత చంద్రబాబు ఈ వేడుకలకు హాజరుకానున్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సైతం రానున్నారు. అయితే షర్మిల సొంత అన్న ఏపీ సీఎం జగన్ వస్తారా లేదా అన్నది ఇంకా కన్ఫార్మ్ కాలేదు. జోధ్ పూర్ లోజరిగిన వివాహ వేడుకలకు కూడా ఆయన హాజరుకాలేదు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన నిశ్చయ తాంబూలాల వేడుకకు మాత్రమే హాజరయ్యారు. ఇప్పుడు రిసెప్షన్ కు వస్తారో లేదో వేచిచూడాలి.

# బీజేపీ భారథం

మొదటిపేజీ తరువాయి..

అధినాయకత్వం రాష్ట్ర నేతలను ఆదేశించింది. అందులో భాగంగానే విజయ సంకల్ప రథయాత్రలకు ఆ పార్టీ శ్రీకారం చుడుతోంది. ఈ నెల 20 నుంచి నాలుగు చోట్ల నుంచి ఈ రథయాత్రల ద్వారా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించనున్నారు. ఈ యాత్రలు మార్చి 1న ముగించేలా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం వద్ద జరిగి ప్రచార రథాల పూజా కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డితోపాటు ఎంపీలు బండి సంజయ్, లక్ష్మణ్, ఈటెల రాజేందర్ సహా పార్టీ ఎమ్మెల్యేలు హాజరుకానున్నారు.

**క్లస్టర్ల విభజన**

హైదరాబాద్ మినహాయించి 16 ఎంపీ స్థానాలను ఐదు క్లష్టర్లుగా రాష్ట్రాన్ని విభజించారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో మూడు నుంచి నాలుగు ఎంపీ స్థానాలు ఉండనున్నాయి. ఈ ఐదు క్లష్టర్లకు తెలంగాణలోని చారిత్రక ప్రదేశాల పేర్లు పెట్టారు.

**భాగ్యలక్ష్మి క్లస్టర్:** ఈ కస్టర్ పరిధిలో మూడు ఎంపీ సెగ్మెంట్లు రానున్నారు. భువనగిరిలో ప్రారంభం కానున్న రథయాత్ర 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ హైదరాబాద్ లోయాత్ర ముగియనుంది.

**కొమురం భీం క్లస్టర్:** ఈక్లస్టర్ పరిధిలోనూ యాత్ర ప్రారంభం కానుంది. ఆదిలాబాద్ జిల్లాలోని ముథోల్లోమొదలుకానుంది. ఈ కార్యక్రమానికి అస్సోం సీఎం హిమంతబిశ్వ శర్మ హాజరు



కానున్నారు. ఈ యాత్ర సైతం 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగి నిజామాబాద్ జిల్లా బోధన్లో ముగుస్తుంది

**రాజరాజేశ్వరి క్లస్టర్:** వికారాబాద్ జిల్లా తాండూరులో ఈ రథయాత్రను గోవా సీఎం ప్రమోద్ సావంత్ ప్రారంభించ నున్నారు. 4 ఎంపీ సెగ్మెంట్ల పరిధిలో ని 28 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ కరీంనగర్లో యాత్ర ముగియనుంది.

**కృష్ణమ్మ క్లస్టర్ :** నారాయణపేట జిల్లా మక్తల్లో ప్రారంభం కానున్న రథయాత్ర 3 ఎంపీ సెగ్మెంట్ల పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగి నల్లగొండలో ముగుస్తుంది

**కాకతీయ భద్రకాళి యాత్ర :** ఇది ఈ నెల 25వ తేదీన భద్రాచలంలో ప్రారంభమై 3 ఎంపీ సెగ్మెంట్ల పరిధిలోని 21 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ములుగులో ముగుస్తుంది.

# రేషన్కార్డు టెన్షన్!

మొదటిపేజీ తరువాయి..

జత చేయాలని కోరింది. ఈ నేపథ్యంలో రేషన్కార్డు లేనివారు తాము పథకాలకు అర్హత కోల్పోతామని ఆందోళన చెందుత ు న్నారు. మరోవైపుప్రజాపాలన దరఖాస్తుల సమయంలో 20 లక్షల మంది తమకు రేషన్ కార్డు కావాలని దరఖాస్తుపై పేర్కొన్నారు. ప్రత్యేక ఫాం ఏమీ లేదని ప్రభుత్వం తెలుపడంతో ప్రజాపాలన దరఖాస్తుపైనే చాలా మంది రేషన్ కార్డు కావాలని అర్జీ పెట్టారు. అయితే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి మాత్రం స్పష్టత లేదు.

# సోనియా, ఖర్గేలకు ఎమ్మెల్సీ కవిత లేఖ

మొదటిపేజీ తరువాయి..

ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయని, మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తా-యని, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయాలపై పెట్టే దృష్టి రోస్టర్ పాయింట్లపై పెట్టి ఉంటే ఈ రోజు ఆడబిడ్డలకు అన్యాయం జరిగేది కాదని అన్నారు. ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో3ను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ప్రకటించారు. జీవో 3ను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో సోనియా గాంధీ చెప్పాలన్నారు. జీవోను వెనక్కి తీసుకోవాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డికి ఆదేశాలు జారీ చేయాలని సోనియా గాంధీకి కవిత విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్లోకి ఈటెల

**కరీంనగర్, ప్రభాతసూర్యుడు :** బీజేపీ మాజీ ఎమ్మెల్యే పార్టీ మారుతున్నారా.. కొన్ని రోజులుగా పార్టీలో సర్దుకుపోతున్న ఆయన అధికార కాంగ్రెస్వైపు చూస్తున్నారా.. గత కొద్దిరోజులుగా మీడియాలో జరుగుతున్న ప్రచారం నిజమేనా.. హస్తం గూటికి చేరేందుకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారా అంటే అవునే సమాధానం వస్తోందికాంగ్రెస్ వర్గాల నుంచి. కరీంనగర్లో బీజేపీ జాతీయ కార్యదర్శి బండిసంజయ్, ఈటల రాజేందర్కు మధ్య పొసగడం లేదని చాలాకాలంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని బండి ఇటీవల ఖండించారు. కానీ అనుచరులు మాత్రం వర్గాలుగా విడిపోయారు. ఇక మరోవైపు బీజేపీ తరపున 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఈటల రాజేందర్ హుజూరాబాద్, గజ్వేల్ నుంచి పోటీ చేసిఓడిపోయారు. లోక్ సభ ఎన్నికల్లో మల్కాజ్గిరి సీటు ఆశిస్తున్నారు. అయితే మల్కాజ్గిరి టికెట్ ఇవ్వడానికి బీజేపీ అధిష్టానం అంగీకరించడం లేదని సమాచారం. మల్కాజ్గిరి టికెట్ను బీజేపీ నిరాకరించడంతో తనకు బలమైన క్యాడర్ ఉన్న కరీంనగర్ ఎంపీ టికెట్ ఇవ్వా లని ఈటల కోరుతున్నారు. ఇక్కడ కూడా బండి సంజయ్ను కాదని ఇతరులకు టికెట్ ఇచ్చే అవకాశం లేదని కమలనాథులు క్లారిటీ ఇచ్చారు. దీంతో ఈటల బీజేపీ అధిష్టానంపై అసంతృప్తితో ఉన్నారు. ఈనేపథ్యంలోనే ఆయన పార్టీ మారతారన్న వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఆయన కాంగ్రెస్లో చేరడం ఖాయమైందని, పార్టీ మారేందుకు ముహూర్తం కూడా ఫిక్స్ చేసుకున్నారని వార్తలు మరోమారు చెక్కర్లు కొడుతున్నాయి. ఈమేరకు ఇటీవల బీఆర్ఎస్ను వీడి కాంగ్రెస్లో చేరిన మైనంపల్లి హన్మంతరావు, పట్నం మహేందర్రెడ్డి ఈటలతో సంప్రదింపులు జరుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. ఇటీవల ముగ్గురూ సమావేశమయ్యారని తెలుస్తోంది. కరీంనగర్ ఎంపీగా పోటీచేసేందుకు కాంగ్రెస్కు బలమైన నాయకుడు లేడు. దీంతో ఈటలను కాంగ్రెస్లో చేర్చుకుని ఎంపీగా పోటీ చేయించాలని హస్తం నేతలు భావిస్తున్నారు. గతంలో పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ఎంపీగా గెలిచారు. తర్వాత బోయినపల్లి వినోద్కుమార్ బీఆర్ఎస్ నుంచి, బండి సంజయ్ బీజేపీ నుంచి గెలిచారు. తాజాగా పొన్నం ప్రభాకర్ హుస్నాబాద్కు మారారు. ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యారు.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

# జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8,437 కోట్లు

### 2024-25 సంవత్సరపు ప్రతిపాదనలు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : : జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం సోమవారం ఉదయం ప్రారంభమైంది. ఈ సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను జీహెచ్ఎంసీ బడ్జెట్ రూ.8437 కోట్లుగా ఖరారు చేశారు. అలాగే రెవెన్యూ ఆదాయం రూ.5938 కోట్లు, రెవెన్యూ వ్యయం రూ.3458 కోట్లు, రెవెన్యూ మిగులు రూ.2,480 కోట్లు, కాపిటల్ నిధులు రూ.1,999 కోట్లు, కాపిటల్ వ్యయం రూ. 4,479 కోట్లుగా జీహెచ్ఎంసీ తెలిపింది. అలాగే హౌసింగ్ కోసం ప్రత్యేకంగా రూ.500 కోట్లు కేటాయించినట్లు జీహెచ్ఎంసీ వెల్లడించింది.




# సంపాదకీయమ్..

## పెనం మీది నుంచి పొయ్యిలోకి..

సుప్రీంకోర్టు తీర్పు బీజేపీకి పెనం మీద నుంచి పోయిలో పడ్డట్టుగా మారింది. '2017లో మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన దాంట్లో సీలింగ్ లేకుండాకార్పొరేట్ సంస్థల నుంచి ఎంతైనా విరాళం తీసుకోవచ్చనే బీజేపీ బిల్లు ఎంతమాత్రం సమర్థనీయం కాదు. అసలు డోనర్స్ ఎవరో తెలియకుండా విరాళాలు వద్దని..ఓటర్లకు చెప్పాలని .. ఎలక్ట్రోరల్ బాండ్స్ ను ఎవరైనా తీసుకోవచ్చన్నదికరెక్ట్ కాదని సుప్రీంకోర్టు తెలిపింది. రాజకీయ పార్టీలకు నల్ల ధనంచేరకుండా అడ్డుకునేందుకు, పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకత కోసం ఈబాండ్లను ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే, ఇప్పుడు పూర్తి విరుద్ధంగా ఈబాండ్లు మారాయని విమర్శకులు అంటున్నారు. ఈ బాండ్ల చుట్టూ గోప్యత సంకెళ్లుఉన్నాయని వారు విమర్శిస్తున్నారు. అసలు ఈ బాండ్లు ఎవరు కొంటున్నారు?ఎవరికి వీటిని ఇస్తున్నారు? లాంటి వివరాలను ప్రజల ముందు ఉంచడం లేదు,అందుకే వీటిని రాజ్యాంగ విరుద్ధమైనవని విమర్శలు వస్తున్నాయని అసోసియేషన్ఫర్ డెమొక్రాటిక్ రీఫామ్స్ (ఏడీఆర్) విశ్లేషించింది. అదే సమయంలో ఇక్కడపూర్తిగా గోప్యత ఉందని అనుకోవడానికి వీల్లేదు. ప్రభుత్వ బ్యాంకుల దగ్గరఅటు బాండ్లు కొంటున్నవారు, ఇటు తీసుకుంటున్న వారు.. ఇద్దరి వివరాలూఉంటున్నాయి. అంటే ప్రభుత్వం కావాలంటే ఈ వివరాలను తమకు అనుకూలంగాఉపయోగించుకోవచ్చు. లేదా విరాళాలు ఇచ్చే వారిని ప్రభావితం కూడా చేయొచ్చుఅని కొందరు విమర్శకులు అభిప్రాయపడుతున్నారు.ఏప్రిల్ నుంచి తీసుకున్నవారందరి వివరాలు బయటపెట్టమని సూచించింది. ఇప్పుడు దీన్ని రద్దు చేయమనడంఎంత వరకూ కరెక్ట్ అనేదో తెలియదు.సుప్రీంకోర్టు నిర్ణయం వల్ల విరాళాలుఇచ్చిన వారు ఇప్పుడు బయటపడుతారు. వారి వ్యక్తిగత స్వేచ్ఛకు భంగంవాటిల్లుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.ఎలక్టోరల్ బాండ్ స్కీమ్ రాజ్యాంగవిరుద్ధమని, దానిని రద్దు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు గురువారం ప్రకటించింది. ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని గోప్యంగా ఉంచడం సమాచారహక్కును ఉల్లంఘించడమేనని సుప్రీంకోర్టు పేర్కొంది.2019 ఏప్రిల్ 12 నుంచిఇప్పటి వరకూ కొనుగోలు చేసిన ఎలక్టోరల్ బాండ్ల సమాచారాన్ని స్టేట్ బ్యాంక్ఆఫ్ ఇండియా ఎన్నికల కమిషన్‌కు అందించాలని సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్డివై చంద్రచూడ్ ఆదేశాలు జారీ చేశారు.మూడు వారాల్లోగా ఈ సమాచారం ఎన్నికలకమిష-న్‌కు అందజేయాల్సి ఉంటుంది. 2024 మార్చి 13లోగా ఈ సమాచారాన్ని తమవెబ్‌సైట్‌లో ప్రచురించాలని ఎన్నికల సంఘాన్ని సుప్రీం కోర్టుకోరింది.రాజకీయ పార్టీలు ఇంకా తీసుకోని, 15 రోజులలోపు చెల్లుబాటు ఉన్న ఎలక్టోరల్ బాండ్లను తిరిగి కొనుగోలుదారులకు ఇచ్చేయాలని సుప్రీంకోర్టుపేర్కొంది.రాజకీయ పార్టీలు, సంస్థలకు వచ్చిన నిధుల గురించి బహిర్గతంచేయాల్సిన అవసరం లేదంటూ చేసిన సవరణలు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టురాజ్యాంగ ధర్మాసనం ఏకగ్రీవ తీర్పు వెలువరించింది. ఇది ఆర్టికల్ 19(1)(జీ)ప్రకారం ఓటర్ల సమాచార హక్కును ఉల్లంఘించినట్లేనని పేర్కొంది.పార్టీలుతమకు అందిన విరాళాల వివరాలను అందించాల్సిన అవసరం లేకుండా ఈ స్కీమ్‌లోచేసిన చట్ట సవరణలను సవాల్ చేస్తూ అసోసియేషన్ ఫర్ డెమొక్రాటిక్ రీఫామ్స్తోపాటు కాంగ్రెస్ పార్టీ నేత జయా ఠాకూర్,కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ఇండియా(మార్క్సిస్టు), మరికొందరు వేసిన పిటిషన్‌పై సుప్రీం కోర్టు తీర్పుచెప్పింది. సుప్రీంకోర్టు తీర్పును ప్రముఖ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కొనియాడారు. ఈ నిర్ణయం ప్రజాస్వామ్య ప్రక్రియను బలోపేతం చేస్తుందనిప్రశాంత్ భూషణ్ అన్నారు.రైన బ్యాంకింగ్ మార్గాల రాజకీయ విరాళాల వల్లబ్లాక్ మనీ ప్రభావం ఉండదని కేంద్ర ప్రభుత్వం సమర్థించింది. అలాగే, దాతలపైరాజకీయ పార్టీలు ఎలాంటి ప్రతీకారం తీర్చుకోకుండా వారి వివరాలను గోప్యంగాఉంచడం కూడా అవసరమని ప్రభుత్వం వాదించింది.ప్రభుత్వ వాదనలపై రాజ్యాంగధర్మాసనం అనేక ప్రశ్నలను లేవనెత్తింది. 'సెలెక్టివ్ అనానిమిటీ'ఉద్దేశపూర్వకంగా వివరాలు గోప్యంగా ఉంచడాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ,పార్టీలకు ఆర్థికంగా వెన్నుదున్నుగా నిలిచే ప్రక్రియను చట్టబద్ధంచేస్తున్నారా అని ప్రశ్నించింది. దాతల వివరాలు తెలుసుకోవడం అధికారపార్టీకే సాధ్యమని, విపక్ష పార్టీలు అలాంటి సమాచారాన్ని పొందలేవనిధర్మాసనం పేర్కొంది.అన్ని పార్టీలకు సమాన అవకాశాలు కల్పించలేనప్పుడు పథకంనిష్పాక్షికత, పారదర్శకత ప్రశ్నార్థకమవుతుందని ధర్మాసనంవ్యాఖ్యానించింది. అలాగే, కంపెనీలు తమ నికర లాభంలో గరిష్టంగా 7.5 శాతంమాత్రమే రాజకీయ పార్టీలకు విరాళాలుగా ఇవ్వాలనే షరతును తొలగించడంపై కూడాధర్మాసనం ప్రశ్నలు సంధించింది.రాజకీయ పార్టీల ఆదాయ మార్గాల్లో పారదర్శకతఅవసరమనే అంశంతో అందరూ ఏకీభవిస్తున్నారు. ఎన్నికలు నానాటికీ చాలాఖరీదైనవిగా మారుతున్నాయి. వీటికి చాలా వరకు ప్రైవేటు విరాళాలే ఆధారం.2019సార్వత్రిక ఎన్నికల ఖర్చు దాదాపు 7 బిలియన్ డాలర్లు (రూ.5,72,59కోట్లు)గా అంచనాలు ఉన్నాయి. అమెరికా అధ్యక్ష ఎన్నికల తర్వాత అంత మొత్తంలోఎన్నికల కోసం ఖర్చు చేస్తోంది ఇక్కడే.నానాటికీ ఇక్కడ ఓటు హక్కుపొందుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. 2019 ఎన్నికల్లో 90 కోట్ల మంది ఓటుహక్కు కోసం రిజిస్టర్ చేసుకున్నారు. 1952లో ఇది కేవలం 4 లక్షలు మాత్రమే.అంటే ఓటర్లకు చేరువయ్యేందుకు అభ్యర్థులు మరింత ఎక్కువ మొత్తాన్ని ఖర్చుపెట్టాల్సి ఉంటుంది. చాలాచోట్ల మూడంచెల వ్యవస్థ (గ్రామ, రాష్ట్ర, కేంద్రప్రభుత్వం) అమలులో ఉంది. అంటే ఇక్కడ మూడంచెల్లో ఎన్నికలు నిర్వహించాల్సిఉంటుంది.

# తెలంగాణ బాపు...

## ఇమేజ్ కోసం గులాబీ యత్నాలు

హైదరాబాద్, ప్రభాతసూర్యుడు : రాజకీయాల్లో సెంటిమెంట్ అనేది అద్భుతమైన ఆయుధం.. అధికారాన్ని ఇట్టేతెచ్చి పెడుతుంది. ఈ విషయంలో భారత రాష్ట్ర సమితిగా మారిన భారత రాష్ట్రసమితి నేతలకు ప్రత్యేకమైన అనుభవం ఉంది. అయితే ఆ విషయంలోనే వారుతప్పటడుగులు వేశా-రన్న అభిప్రాయాలు కూడా ఉన్నాయి. ఆ విషయం పక్కనపెడితే.. తెలంగాణ ప్రజలు కేసీఆర్ ను ప్రత్యేకమైన వ్యక్తిగాగుర్తుంచుకోవాలన్న మిషన్ ను బీఆర్ఎస్ ప్రారంభించింది. ఆయనను తెలంగాణబాపుగా ప్రసిద్ధి చేసేందుకు పుట్టిన రోజు వేడుకల కేంద్రంగా ప్రయత్నాలుప్రారంభించింది. బీఆర్ఎస్ పార్టీ నాయకులు జాతిపిత బాపూ అంటూ సరికొత్తప్రచారాన్ని ప్రారంభించారు తెలంగాణ ఉద్యమ కారుడు, మాజీ ముఖ్యమంత్రికల్వకుంట్ల చంద్రశే ఖర్ రావు 70వ జన్మదినం సందర్భంగా శనివారం ఆయన నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ జాతిపిత బాపూ పేరిట సరికొత్తప్రచారం సాగించారు. తెలంగాణలో ఓటమి పాలవడంతోపాటు అధికార కాంగ్రెస్ పార్టీ నేతల నుంచి కాళేశ్వరం నుంచి కృష్ణ జలాల వరకు విమర్శల వర్షం కురుస్తున్న నేపథ్యంలో కేసీఆర్ ప్రతిష్ఠ పెంచేందుకు బీఆర్ఎస్ నాయకులు బాపూ ప్రచారంతో ముందుకు వెళుతున్నారు. తెలంగాణ సిద్ధించిన పదేళ్ల తర్వాతకూడా మళ్లీ తాజాగా తెలంగాణ సెంటిమెంటును రగిలిస్తున్నారు. చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధించిన కేసీఆర్ ను తెలంగాణ జాతిపితగా, బాపూ అనిపిలవడం ఆయనకు మనం ఇచ్చే గౌరవమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిచెప్పారు. తెలంగాణలో గతంలో కొండా లక్ష్మణ్ బాపూజీని మాత్రమే బాపూ అని పిలిచేవారు. కానీ ప్రస్తుతం ఆ బాపూ పేరును కేసీఆర్ కు కొత్తగాచేర్చారు. కేసీఆర్ 2001వ సంవత్స రం ఏప్రిల్ 7వతేదీన తెలంగాణ రాష్ట్ర సమితిని స్థాపించారు. తెలంగాణ బతు కులు.. బొగ్గుబాయి, బొంబాయి.. దుబాయి అన్నట్లు తయారైనయ్ అని తన వాక్చాతుర్యాన్ని ప్రద ర్శించిన కేసీఆర్ ఓటమి అనంతరం, లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సరికొత్త రాజకీయ వ్యూహాలు పన్ను తున్నారు. గతం లో కేసీఆర్ జన్మ దినం సంద ర్భంగా నేతలు ఆయన్నుకలిసి పదవులు పొందేందుకు శుభాకాంక్షలు తెలిపేవారు. సీఎంగా ఉన్నపుడుకేసీఆర్ జన్మదినోత్సవాలు ప్రగతి భవన్ లో ఘనంగా జరిగేవి. కానీ ఈ సారి ఓటమిపాలవడంతో కేసీఆర్ ఎర్రవెల్లిలోని ఫామ్ హౌస్ కే పరిమితమ య్యారు. కేసీఆర్వేడుకలకు దూరంగా ఉన్నా, ఆ పార్టీ నేతలు మాత్రం మన తెలంగాణ బాపూ అంటూప్రచార హోరు సాగించారు. కేసీఆర్ బాపూ ప్రచారం శనివారం వాట్సప్, ఫోన్కాల్స్ ద్వారా ముమ్మరం చేశారు. కరవు నేలను సిరుల మాగాణం చేసిన "తెలంగాణబాపు" కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 70 జన్మదినం సందర్భంగా ఆయన్ని విష్చేసేందుకు +91 70703 57070 ఫోన్ నంబరుకు మిస్డ్ కాల్ ఇవ్వండి, ధన్యవాదాలుఅంటూ వాట్సాప్ ద్వారా శనివారం తెలంగాణ వ్యాప్తంగా వాట్సాప్ మెసేజులువచ్చాయి. ఆ ఫోన్ నంబరుకు రింగ్ మిస్డ్ కాల్ చేస్తే చాలు వెంటనే "ప్రతీతెలంగాణ బిడ్డకు పేరుపేరునా శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను, కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియ జేస్తున్నాను"అంటూ కేసీఆర్ తన వాయిస్ వినిపించారు. కోట్లమంది కలల తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన మహానాయకుడు, ఉద్యమ నేలను ఉద్యాన వనంగా మార్చిన దార్శనికుడు, తెలంగాణ రాష్ట్ర గతిని మార్చి చరిత్ర లిఖించిన కార్యసాధకుడు మన తెలంగాణ బాపు కేసిఆర్ గారు." "బాపూ... సబ్బండ కులాల ఆశాదీపం మీరు, సకల జనుల ఆకాంక్షల ఆలంబన మీరు, నిరాశా నిస్పృహలను తరిమే చైతన్యపు కాగడా మీరు, ఉషోదయాలకు తొలిపొద్దు మీరు, నాడు ప్రాణాలనుఫణంగా పెట్టి తెలంగాణ తెచ్చింది మీరు" వాన్ గార్డ్ ఆఫ్ తెలంగాణ...వెలుగుదివిటి కేసీఆర్ అంటూ "కుట్రలు, కుతంత్రాలకు, ప్రలోభాలకు లొంగని, జంకనితెలంగాణ పక్షపాతివి...తెలంగాణ పితామహుడు మన తెలంగాణ జాతిపిత బాపూ" అంటూబీఆర్ఎస్ నేతలు పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారు. కేసీఆర్ 70 వ జన్మదినం సందర్భంగా తెలంగాణ సెంటిమెంటును రగిల్చేలా, కేసీఆర్ ప్రతిష్ఠ పెంచేలాఆడియో, వీడియో పాటల ద్వారా ప్రచారం సాగించారు. "ఉక్కు గుండెనుఒక్కసారన్నా తాకాలని ఉన్నదే. ఆ బక్కపల్చని పెయ్యి హత్తుకోవాలని ఉన్నదే...ఆ నాటి గురుతులు ఒక్కొక్కటి ఏరుకొని రాశులు పోయాలని ఉన్నదే సావు అంచులకెళ్లి సాధించే రాష్ట్రాన్ని సారూ కేసీఆర్ చరితను తెలుసుకోవాలనిఉన్నదే మదినిండా తెలుసుకోవాలని ఉన్నదే" అంటూ పాటలను విడుదల చేశారు. కేసీఆర్ పదేళ్ల పాలనపై, కాళేశ్వరం అవినీతి దందాపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో ప్రజల్లో ఆయన ఇమేజ్‌ను పెంచేందుకు, తెలంగాణబాపూగా ప్రచారం సాగిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమనేతగా బాపూగా ప్రచారం సాగిస్తూ బీఆర్ఎస్ నేతలు వ్యూహాత్మక అడుగులు వేస్తున్నారు. ప్రజలు సైతం కేసీఆర్‌ను బాపూగా పిలిచేలా ఫేస్‌బుక్,ట్విటర్ ఖాతాల్లో పార్టీ కార్యకర్తలు, శ్రేణులు పోస్టులు పెడుతున్నారు.కేసీఆర్ ఒక పార్టీ నాయకుడే కాదని, యావత్ తెలంగాణ సమాజానికి జాతిపితబాపూ అని అంటున్నారు.ఈ ప్రచారం ముందు ముందు మరింత ఎక్కువగా జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈ ప్రచారం బీఆర్ఎస్‌కు ఎంత మేలు చేస్తుందో చూడాల్సి ఉంది.



## జీహెచ్ఎంసి కాంట్రాక్టర్ల నిరసన

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : పెండింగ్ లో ఉన్న జిహెచ్ఎంసి కాంట్రాక్టర్ల 1200 కోట్ల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ ట్యాంక్ బండ్ పై గల అంబేద్కర్ విగ్రహం జిహెచ్ఎంసి కాంట్రాక్టర్స్ వద్ద నిరసన వ్యక్తం చేసారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం తమకు బిల్లులు చెల్లించకుండా అన్యాయం చేసిందని.... ఈ ప్రభుత్వమైనా తమ గోడు పట్టించుకోని తమకి న్యాయం చేయాలని, వెంటనే బిల్లులు విడుదల చేయాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# బుధవారం నుంచి గ్రేటర్ బస్ ప్రయాణికులకు ఇక్కట్లే..

- మేడారం జాతరకు గ్రేటర్ జోన్‌నుంచి 1800 సిటీబస్సులు
- హైదరాబాద్ నుంచి జాతరకు మరో 400 బస్సులు
- ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ నుంచి స్పెషల్ ఆపరేషన్స్

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : మేడారం జాతర ఎఫెక్ట్‌తో నగరంలోని సిటీబస్సు ప్రయాణికులకు ఇక్కట్లు తప్పేట్లు లేవు. ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్న మేడారం జాతరకు గ్రేటర్ జోన్‌నుంచి 1800 సిటీబస్సులను నడిపించాలని నిర్ణయించారు. దీంతో గ్రేటర్ జో-న్‌లో పరిధిలో బుధవారం నుంచి శనివారం వరకు 800 బస్సులు మాత్రమే తిరగనుండడంతో ఏమే-రకు సేవలు అందిస్తాయనేది ప్రశ్నార్థకంగా మారింది.గ్రేటర్‌జోన్ వ్యాప్తంగా ప్రతిరోజు ఆర్టీసీ 2,640 బస్సులు నడుపుతూ 21 లక్షలమంది సిటీ ప్రయాణికులను చేరవేస్తోంది. ఈనెల 21నుంచి మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ప్రారంభ నేపథ్యంలో గ్రేటర్‌జోన్ నుంచి సోమ, మంగళ, బుధవారాల్లో వరుసగా 600 చొప్పున మొత్తం 1800 సిటీ బస్సులను జాతరకు వెళ్లే భక్తులకోసం ఆర్టీసీ కేటాయించింది.జాతరకు లక్షల సంఖ్యలో వెళ్లే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీఎ?సఆర్టీసీ మొత్తం 6 వేల ప్రత్యేక బస్సులు నడుపుతోంది. జాతర ప్రాంగణానికి 20-30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాల నుంచి భక్తుల రద్దీకి అనుగుణంగా గ్రేటర్‌కు చెందిన సిటీబస్సులను నడపనున్నారు. ఈ బస్సులు ఈనెల 21నుంచి 24 వరకు అక్కడే ఉండి భక్తులకు సేవలందించనున్నాయి. దీంతో సోమవారం 2040 బస్సులు, మంగళవారం 1440 బస్సులు, బుధవారం నుంచి శనివారం వరకు గ్రేటర్ జోన్‌లో 800 బస్సులు మాత్రమే సిటీ ప్రయాణికులకు అందుబాటులో ఉండనున్నాయి. 70 శాతం సిటీబస్సులు జాతరకు తరలివెళ్లడంతో సిటీ ప్రయాణికులు ప్రత్యామ్నాయ ప్రయాణ మార్గాలు చూసుకోవాల్సి ఉంటుంది. మేడారం స్పెషల్ ఆపరేషన్స్‌కు బస్సులు వెళుతుండడంతో సిటీ ప్రయాణికులు తమకు సహకరించాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు.మేడారం జాతరను పురస్కరించుకుని నగరంలోని పలు ప్రాంతాల నుంచి ఈనెల 19 నుంచి శనివారం వరకు ఆర్టీసీ 4 వందల ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ తెలిపారు. ఎంజీబీఎస్, జూబ్లీ బస్‌స్టేషన్, ఉప్పల్ ప్రాంతాల నుంచి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపనున్నట్లు తెలిపారు.



# నగరం నడిబొడ్డులో బ్లాస్టింగ్



## ఇళ్ల గోడలు ధ్వంసం

హనుమకొండ - ప్రభాతసూర్యుడు : హనుమకొండ పోలీస్ స్టేషన్ పక్కనే బ్లాస్టింగ్ జరిగింది. ఓ ప్రైవేట్ స్థలంలో ఇంటి నిర్మాణం కోసం అనుమతి లేకుండా డిటోనేటర్ తో పేలుళ్లు జరిపారు. పేలుడు ధాటికి బండరాళ్లు చెల్లా చెదురుగా ఎగిరిపడ్డాయి. పక్కన ఉన్న వాహనాలు, ఇండ్ల పై బండలు పడడంతో ప్రమాదం జరిగింది. ఒక కారు ధ్వంసం అయింది. పలు ఇండ్ల గోడలు పగుళ్ల తేలాయి. నగరం నడబొడ్డున బ్లాస్టింగ్ జరిపిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215